క్లుప్తంగా

ఘనంగా శాంతప్ప మహరాజ్ వార్షికోత్సవం



ఆలయంలో పూజలు చేస్తున్న అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

రేగోడ్(మెదక్): మండలంలోని ఆర్.ఇటిక్యాల గ్రామంలో బుధవారం నిర్వహించిన శాంతప్ప మహ రాజ్ 68వ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక ర్తలు, గ్రామస్తులను క్రాంతికిరణ్ ఆప్యాయం గా పలుకరిస్తూ వారి బాగోగులు తెలుసుకు న్నారు. అదే విధంగా కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పూజలు చేసి, తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచారు.

సమాజంలో అందరూ సమానం



సామాజిక సామరస్యతలో శిశుమందిర్ సిబ్బంది

పెద్దశంకరంపేట(మెదక్): సమాజంలో ప్రజ లందరూ సమానమేనని సరస్వతి శిశుమందిర్ హెచ్ఎం వీరప్ప అన్నారు. బుధవారం పాఠశా లలో సామాజిక సామరస్యత కార్యక్రమంలో భాగంగా కర్మచారిని విఠాబాయి, సిబ్బంది బాగయ్య, అనంతస్వామిలను ఘనంగా సన్మా నించారు. మాతాపితరుల భావనలతో ప్రతీ ఒక్కరిని ఆప్యాయతతో పలకరించాలని, అం దరిని కుటుంబసభ్యులుగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కార్య దర్శి క్రాంతిలాల్, ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్‌రెడ్డి, సీతారాం, మధు, అకాడమిక్ ఇన్ చార్జి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందిస్తున్న రాజిరెడ్డి

నర్సాపూర్: పట్టణంలోని తన క్యాంపు కార్యాల యంలో బుధవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి పలువురు లబ్ధిదారు లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు అంద జేశారు. పథకం ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందచేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానని ఆయన వివరించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్ తదిత రులు ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి



కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు

శివ్వంపేట(నర్సాపూర్): రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాల్సిన అవసరం ఉం దని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ అన్నారు. మండల పరిధిలోని పోతులబోగూడ గ్రామాని కి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం పీఏసీఎస్ చైర్మన్ వెంక ట్‌రామిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి రాజిరెడ్డి, ఆంజనేయులుగౌడ్‌లు నిర్వ హించిన సమావేశంలో కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

హామీలను బేషరతుగా అమలు చేయాలి



సమావేశంలో పాల్గొన్న అవినాశ్‌రెడ్డి, కార్యకర్తలు

రామాయంపేట(మెదక్): రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి న హామీలను బేషరతుగా అమలు చేయాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు అవినాశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రామాయంపేటలో జరి గిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా విష యంలో సీఎం పనికిరాని నిబంధనలు ముం దుకు తెస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని, అసలైన అర్హులకు రుణమాఫీ వర్తించలేదని ఆరోపించా రు. అంబేడ్కర్‌ను మనం ఆదర్శంగా తీసు కోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మా పేర్లు ఎందుకు రాలేదు?

సభల్లో గ్రామస్తుల మండిపాటు
- రెండోరోజూ నిరసనలు, నిలదీతలు
- సముదాయించిన పోలీసులు



నిజాంపేట(మెదక్): నస్కల్‌లో గ్రామసభలో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేం ద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిం చిన గ్రామసభ గందరగోళంగా మారింది. బుధ వారం నార్సింగి ఈఓ నాగభూషణం ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించగా, ఎంపీడీఓ ఆనంద్, తహసీల్దార్ కరీం పాల్గొనగా, ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాను చదివి విన్పించారు. దీంతో గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 1826 మంది దరఖాస్తు అందించగా, కేవలం 906 మంది పేర్లన మాత్రమే చదవడంతో, జాబితాలో పేర్లు రాని వారు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో వైపు రేషన్‌కార్డుల కోసం వేయి మందికి పైగా దరఖాస్తు చేయగా, ఇందులో 141 మందికి రేషన్ కార్డు మంజూరైనట్లు అధికారులు ప్రకటించారు. దీంతో ప్రజలు తమ పేర్లు ఎందుకు జాబితాలో లేవని అధికారులను ప్రశ్నించడంతో గందరగోళం ఏర్పడగా, ఎస్ఐ అహ్మద్ మోహినొద్దీన్ తమ సిబ్బందితో కలిసి ప్రజలను సముదాయించారు.

సభ మధ్యలో వెళ్లిపోయిన ఎంపీఓ

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రజల సందేహాలకు సరైన సమాధానాలు చెప్పకుండా, ఎంపీఓ ప్రజాపాలన సభ నుంచి మధ్యలోనే వెళ్లిపోయాడు. ఈ విషయం మండల పరిధిలోని రాందాస్‌గూడ గ్రామంలో జరి గింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం గ్రామంలో జరిగిన సభలో గ్రామస్తులు ప్రజాపాలన దరఖాస్తులో సుమారు 80 ఇవ్వగా, కేవలం 16 మాత్రమే వచ్చాయని అధికారులను అడగగా, ఎంపీఓ శరత్‌కుమార్ రెడ్డి నిర్లక్ష్యంగా మాట్లాడుతూ.. ఈ విషయమై ఎమ్మెల్యే, ఎంపీలను అడగండి, నాకు ఎలాంటి సంబంధం లేదంటూ సభ మధ్యలో నుంచి వెళ్లిపోయాడని చెప్పారు. ప్రభుత్వ అధికారిగా ఉంటూ ప్రజలపై దురుసుగా వ్యవహరించిన ఎంపీఓపై చర్య తీసుకోవాలని ఎం పీడీఓ ఆనంద్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, వెంకట్‌రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం

మండల పరిధిలోని జగ్గంపేట గ్రామంలో ప్రజాపా లన గ్రామ సభలో పలు పథకాలలో అర్హుల పేర్లు లేకపోవడంతో, ఎందుకు అర్హుల పేర్లు లేవని బీఆ ర్ఎస్ నాయకులు అధికారులను అడిగారు. మధ్యలో అడ్డు వచ్చిన కాంగ్రెస్ నాయకులు మీ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు ఏం చేశారని అన డంతో గ్రామ బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అక్కడే ఉన్న డిప్యూటీ తహ సీల్దార్ సింధూజ, ఆర్ఐ సునీల సింగ్‌లు వారికి నచ్చజెప్పి, జాబితాలో లేని వారు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రేగోడ్(మెదక్): పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పీసీసీ సభ్యుడు ఎం.కిషన్ అన్నారు. మండలంలోని దోసపల్లి, గజ్వాడ, జగిర్యాల, పోచారం, ఆర్.ఇటిక్యాల, తాటిపల్లి గ్రామాల్లో బుధవారం గ్రామ సభలను నిర్వహించారు. అర్హు లందరికీ పథకాలు మంజూరు అవుతాయని కిషన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేశ్, ఎంపీడీఓ సీతారావమ్మ, ఏఓ జావిద్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఎస్.దిగంబర్‌రావు, ఆర్ఐ ఫెరోజ్, ఏపీఓ జగన్మోహన్‌సింగ్ పాల్గొన్నారు.



నార్సింగి గ్రామసభలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలను సముదాయిస్తున్న పోలీసులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): ఎంపీఓపై ఫిర్యాదు ఇస్తున్న రాందాస్‌గూడ గ్రామస్తులు

దరఖాస్తుల స్వీకరణ

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని మల్కాపూర్, బుజ్రాన్‌పల్లి, శివాయిపల్లి, కట్టెల వెం కటాపూర్ తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం ఈ నెల 26 నుంచి ప్రవేశపెట్టనున్న పథ కాలపై ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా, తహసీల్దార్ గ్రేస్ బాయిలు, ఇతర శాఖల అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం రేషన్‌కార్డుల దరఖాస్తు లను ప్రజల నుంచి స్వీకరించారు.



తూప్రాన్: వార్డుసభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, అధికారులు

సభను బహిష్కరించిన గ్రామస్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పాంబం డ గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభ రసాభాసగా మారింది. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులకు సంబంధించి అసలైన లబ్ధిదా రుల పేర్లు లిస్టులో లేకపోవడంతో గ్రామసభను బహిష్కరించి గ్రామస్తులు ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ కమలాద్రి, ఎస్ఐ మధుకర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చచెప్పారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎం పీడీఓ నాగేశ్వర్‌గుప్తా, ఉప తహసీల్దార్ షఫీయొ ద్దీన్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభించండి

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నస్కల్, నగరం, తిప్పన్నగుల్ల, నార్లాపూర్, వెం కటపూర్(కె) గ్రామంలో బుధవారం గ్రామస భలు నిర్వహించారు. నస్కల్ గ్రామంలో గ్రామ స్తులు రోడ్డు పనులు ప్రారంభించాలని గ్రామసభ ముందు నిరసన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించే వరకు నిర సన కొనసాగిస్తామని తెలిపారు. ఈ విషయమై ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి సదరు కాంట్రాక్టర్‌తో ఫోన్ మాట్లాడించి రోడ్డు పనులపై ఫిబ్రవరి నెలలో మొదలు పెడుతామని హామీ ఇవ్వడంతో గ్రామ స్తులు నిరసన విరమించారు. కానీ నిజాంపే టలో జరిగే రిలే నిరహార దీక్షను విరమించేది లేదని తేల్చి చెప్పారు. అలాగే గ్రామసభలో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇం దిరమ్మ ఇల్లు వచ్చిన వారి పేర్లు చదివి వినిపిం చారు. కార్యక్రమంలో ఏఓ సోమలింగారెడ్డి, గ్రామ ప్రత్యేకాదికారి శరత్, కార్యదర్శులు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): పాంబండ గ్రామస భలో ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

బ్యానర్లపై ఎమ్మెల్యే, ఎంపీల ఫొటోలు

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామసభల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్యానర్లపై ఎమ్మెల్యే, ఎంపీ ఫొటోలు లేకపోవడంతో ఆయా పార్టీల నాయకులు ఆందోళన చేసిన విషయం విధితమే. విధులకు ఆటంకం కల్గించారని కార్యదర్శి ఫిర్యాదుతో పలు వురిపై కేసులు సైతం నమోదు చేశారు. బుధవారం నిర్వహించిన అన్ని గ్రామసభల్లో సీఎం, డిప్యూటీ సీఎం, ఇన్‌చార్జి మంత్రులు, ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎంపీ రఘునందన్‌రావుతో పాటు ఎమ్మెల్సీల ఫొటోలతో కూడిన కొత్త బ్యానర్లు ఏర్పాటు చేశారు.



గ్రామసభల్లో ఏర్పాటు చేసిన బ్యానర్

సదుపాయాల కల్పనకు కృషి

శివ్వంపేట(నర్సాపూర్): గ్రంథాలయాల్లో పూర్తి స్థాయి సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. బుధవారం శివ్వంపేటలోని గ్రంథాల యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలోని పలు గ్రంథాలయాలకు ఫర్నిచర్ సదుపాయం కల్పించామన్నారు. మరిన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచడంతో పాటు సిబ్బంది కొరత తీర్చనున్నట్లు చెప్పారు. విద్యా ర్థులు, యువకులు నిత్యం గ్రంథాలయం వచ్చే అల వాటు నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సమత, గ్రంథాలయ అధికారిని అర్చన, తదితరులు ఉన్నారు.



శివ్వంపేట గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి

విద్యార్థులు ప్రశాంతంగా చదువుకోవాలి

మనోహరాబాద్(తూప్రాన్): పదో తరగతి విద్యార్థులు ప్రణాళికతో, మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతగా చదువుకోవాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉదయ్‌రంజన్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కూచారం గ్రామ ఉన్నత పాఠశాలలో చదువు తున్న పదో తరగతి విద్యార్థులకు ఆయన ప్రత్యేకంగా పలు అంశాలపై అవగాహన కలి ్పంచారు. భవిష్యత్‌కు ఇప్పటి నుంచే బాటలు వేసుకోవాలని సూచించారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన వారికి రూ. 5 వేలతో పాటు, మంచి కాలేజీలో అడ్మిషన్ ఇప్పిస్తానని హామీనిచ్చారు. గ్రామానికి చెందిన యువ కుడు కిరణ్‌కుమార్ యాదవ్ విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వడానికి ముందు కొచ్చాడు. కార్యక్రమంలో హెచ్ఎం సవిత, అంబేడ్కర్ యూత్ అధ్యక్షుడు, కృష్ణ నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు, తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఉదయ్‌రంజన్‌గౌడ్

రోడ్డు భద్రతపై అవగాహన

మెదక్ కలెక్టరేట్: రోడ్డు భద్రత కొరకు స్వచ్ఛంద సేవ అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాం గణం నుంచి రాందాస్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులతో పాటు ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హుస్సేన్, జాతీయ సేవా పథకం బాధ్యులు డాక్టర్ శ్రీలత, గణపతి, సురేందర్‌రావు, మురళీ, విద్యా ర్థులు పాల్గొన్నారు.

అనర్హులకే ఆత్మీయ భరోసా

హవేళిఘణాపూర్ గ్రామసభలో స్థానికుల ఆగ్రహం

హవేళిఘణాపూర్(మెదక్): మండల కేంద్రం హవేళి ఘణాపూర్‌లో బుధవారం చేపట్టిన గ్రామసభలో గందరగోళం చోటు చేసుకుంది. తమ గ్రామంలో చేపట్టిన సర్వేలో అధికంగా అనర్హులు ఉన్నారని, ఇంత పెద్ద గ్రామంలో ఒకరు కూడా ఆత్మీయ భరో సాకు ఎంపిక కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇందుకు గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ సిం ధూరేణుక సమాధానమిస్తూ గ్రామస్తుల అభ్యంత రాన్ని స్వీకరించారు. అర్హులైన వారుంటే పంచాయ తీ సెక్రటరీకి దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.



హవేళిఘణాపూర్(మెదక్): గ్రామసభలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

అధికారులను నిలదీసిన జనం

నర్సాపూర్ రూరల్: మండలంలోని నత్నయపల్లిలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న నత్నయపల్లి గ్రామస్తులు అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక య్యారని అధికారులను నిలదీశారు. దీంతోపాటు మండలంలోని బ్రాహ్మణపల్లి సైతం అనర్హులకు పథకాలు కేటాయించాలని అధికారులను నిలదీ శారు. ఇబ్రహీంబాద్, ఎర్రగుంట తండా, సీతారాం పూర్, నారాయణపూర్, చిన్నచింతకుంట గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి.

ఇళ్ల కోసం నిరసన

రామాయంపేట(మెదక్): మండలంలోని ఝాన్సిలింగాపూర్‌లో బుధవారం జరిగిన గ్రామస భలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయమై తీవ్రస్థా యిలో గొడవ జరిగింది. అసలైన అర్హులకు కాకుం డా అనర్హులకు ఇళ్లు మంజూరయ్యాయని గ్రామస్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇళ్లులేని నిరుపేదలు తాజాగా దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ సజీలుద్దీన్ వారికి సూచించారు.

మళ్లీ దరఖాస్తు చేసుకోండి

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని వరిగుంతం గ్రామంలో గ్రామసభలో మండల ప్రత్యేకాధికారి, జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ.. జాబి తాలో పేర్లు రానివారు మరోమారు దరఖాస్తు చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీకాం త్, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని చిట్టోజిపల్లితో పాటు రెడ్డిపల్లి గ్రామాల్లో తహసీల్దార్ నారాయణ ఆధ్వర్యంలో గ్రామసభలను నిర్వహించారు.

లబ్ధిదారుల పేర్లపై రసాభాస

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనో హరాబాద్‌లో తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, కాళ్లక ల్‌లో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, కూచారంలో ఎం పీఓ లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో రంగాయపల్లి, రామాయపల్లి గ్రామాల్లో గ్రామసభలను నిర్వహిం చారు. రామాయపల్లి, కూచారం గ్రామాల్లో తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి పర్యటించి గ్రామ సభల తీరును పరిశీలించారు.

ఇల్లు రాలే.. రేషన్‌కార్డు రాలే..

కౌడిపల్లి(నర్సాపూర్): ఇందిరమ్మ ఇల్లు రాలే.. రేష న్‌కార్డు రాలే.. అర్హులకు ప్రభుత్వ పథకాలు ఇవ్వారా అంటు అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని తిమ్మాపూర్, కొట్టాల, కంచన్‌పల్లి, మహమ్మద్‌నగర్ తదితర గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వ హించారు. తిమ్మాపూర్, కొట్టాలలో ప్రజాపా లనలో దరఖాస్తు చేసుకున్న రేషన్‌కార్డులు, ఇం దిరమ్మ ఇళ్లు ఎందుకు మంజూరు కాలేదని గ్రామ స్తులు నిలదీశారు. తిమ్మాపూర్‌లో అధికారులపై తిరగబడ్డవారిని ఏఎస్ఐ శ్రీనివాస్ నచ్చచెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, డీఈ జగ న్నాథం, నాయకులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ ఎమ్మెల్యే రోహిత్ సొంత గ్రామమైన కొర్విపల్లిలో ప్రజాపాలన గ్రామ సభ ప్రశాంతగా జరిగింది. కార్యక్రమంలో ఎం పీడీఓ దామోదర్, ప్రత్యేక అధికారి రాజు, గ్రామ కార్యదర్శి సమంత, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రామ్‌చంద్రం పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని షాబాద్‌తండా గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామసభలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడారు. మండలంలోని పల్వంచ, ఎల్లుపేట గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో అర్హులైన వారికి పథ కాలు అందడంలేదని అధికారులపై మండిపడ్డారు.

ఉపాధి పనికెళ్లినా.. ఆత్మీయ భరోసా రాలె



మంగలి రజిత

కౌడిపల్లి(నర్సాపూర్): మాకు గుంట భూమి లేదు. కూలీపనులు చేసుకొని బతుకుతు న్నాం. కొన్నేళ్లుగా గ్రామంలో ఉపాధి హామి పనికి వెళ్తున్నా.. అయిన ప్రభుత్వం తనకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు చేయలేదని మండలం లోని తిమ్మాపూర్ గ్రామసభలో మంగలి రజిత ఆవేదన వ్యక్తం చేసింది. ఇందిరమ్మ ఇల్లు, ఇం దిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో తన పేరులేదని ఆవేదన వ్యక్తం చెసింది.



రామాయంపేట(మెదక్): ఝాన్సీలింగాపూర్ గ్రామసభలో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

అక్రమ కేసులు ఎత్తివేయాలి




పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పీఎస్ ఎదుట బీఆర్ఎస్ నాయకుల ఆందోళన

శివ్వంపేట(నర్సాపూర్): అక్రమ కేసులను ఎత్తివే యాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు బుధ వారం ఆందోళన చేశారు. మండల పరిధిలోని పిల్లుట్లలో మంగళవారం ప్రజాపాలన గ్రామసభ బ్యానర్‌పై ఎమ్మెల్యే సునీతారెడ్డి ఫొటో పెట్టకపో వడంపై గ్రామ బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో వారిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టడంపై బుధవారం బీఆర్ఎస్ నాయ కులు పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమ ణగౌడ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రోటోకాల్‌ని విస్మరించి అధికారిక కార్యక్రమంలో ఎమ్మెల్యే ఫొటో పెట్టకపోవడం ఎం టని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే బీఆర్ఎస్ శ్రేణుల పై అక్రమ కేసులు నమోదు చేస్తుందని వాటికి భయపడే ప్రసక్తే లేదన్నారు. వెం టనే అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఐ మధుకర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్ రావు, యాద గౌడ్, లాయక్, చింత స్వామి, లక్ష్మీన ర్సయ్య, శ్రీనివాస్‌గుప్తా, అశోక్, వెంకటేష్, రాకేశ్ రెడ్డి, లక్ష్మణ్, భిక్షపతిరెడ్డి, దుర్గేష్, స్వామి, తదిత రులు ఉన్నారు.

పోటీలు సమర్థవంతంగా నిర్వహించండి

నర్సాపూర్: పట్టణంలో 26నుంచి జరిగే సీఎం కప్ క్రికెట్ పోటీలు సమర్థవంతంగా నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులు నిర్వాహకులకు సూచించారు. డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, పార్టీ నియో జకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మద న్‌రెడ్డి తదితరులు క్రికెట్ పోటీలు నిర్వహించనున్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానాన్ని బుధవారం పరిశీలించారు. వారి వెంట ప్యాక్స్ చైర్మన్ రాజుయా దవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, పట్టణాధ్య క్షుడు చిన్న ఆంజిగౌడ్ పలువురు కాంగ్రెస్ నాయ కులు ఉన్నారు.



క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంక్షిప్త వార్తలు

◆ **లక్ష తులసీదల అర్చన**

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని సికిం ద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో బుధ వారం లక్ష తులసీదల అర్చన చేశారు. స్వామివారి జన్మ నక్షత్రం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, లక్ష తులసీ దల అర్చనతో పాటు సుదర్శన హోమం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ శశిధర్, ప్రధాన అర్చకుడు ధనుంజయ్‌శర్మ, సిబ్బంది విద్యాకర్‌చారి, నర్సింహరెడ్డి ఉన్నారు.

◆ **వాహనంలో టీబీ పరీక్షలు**

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి పీహెచ్‌సీ ఆవరణలో బుధవారం మొబైల్ ఎక్స్‌రే వాహనంలో రోగులకు టీబీ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెం ట్ స్నేహశుక్ల ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి శ్రీకాంత్, డాక్టర్ ఫెర్నాజ్ వివిధ గ్రామాలకు చెందిన 120మందికి ఎక్స్‌రేలతో పాటు తెమడ పరీక్ష నిర్వ హించారు. పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

◆ **చెక్కు అందజేత**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని గౌతోజీగూడెం గ్రామానికి చెందిన మహేందర్‌కు రూ. 18500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో నర్సిం లు, గణేశ్, కళ్యాణ్ తదితరులున్నారు.

◆ **ఆటో డ్రైవర్లకు రూ.12వేలు చెల్లించాలి**

కౌడిపల్లి(నర్సాపూర్): ఆటో డ్రైవర్లు ఉపాధిలేక రోడ్డున పడ్డారని, వారికి రూ.12వేలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నర్సమ్మ అన్నారు. బుధవారం కౌడిపల్లిలో ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంగారెడ్డిలో 25 నుంచి 28 వరకు జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సీపీఎం రాష్ట్ర మహాసభలో సంఘటిత కార్మికులు సమస్యలపై చర్చిస్తామ న్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అనీల్, ప్రభాకర్, చింటు, సలీం తదితరులు పాల్గొన్నారు.

◆ **విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన**

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం క్షేత్రస్థాయి పర్య టనలో భాగంగా మండలంలోని హస్తాల్‌పూర్‌లో పలు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లారు. పంటలపై అవ గాహన, వాటిలో పని, వాటితో ఉపయోగాలు తది తరల అంశాల గూర్చి విద్యార్థులు నేర్చుకున్నారు. వీరి వెంట ఉపాధ్యాయులు తదితరులున్నారు.

◆ **ప్రజలను రెచ్చగొడుతున్న బీఆర్ఎస్**

చిన్నశంకరంపేట(మెదక్): పదేళ్లల్లో ఒక్కరికీ కూడా ఇల్లు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొడుతున్నారని నార్సింగి కాంగ్రెస్ నాయకులు యాదగిరి యాదవ్, రాజేష్, రాజేందర్‌రెడ్డి ఆరో పించారు. బుధవారం నార్సింగిలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టిందన్నారు. ఇందులో అర్హు లందరికి ఇళ్లు మంజూరు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సంపత్‌రెడ్డి, భాకర్, బాజి తదితరులు పాల్గొన్నారు.

◆ **ప్రజాపాలన పేరుతో ప్రజలను దగా చేస్తుండ్రు: బీఆర్ఎస్ నాయకులు**

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో గ్రామసభల్లో పేర్లను చదు వుతూ వారిని దగా చేస్తున్నారని నార్సింగి మండల బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బుధవారం నార్సింగిలో వారు మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లను చదివినిపిం చారని, పేర్లు ఉన్నవారికి ఇళ్లు మంజూరైనట్లేనా అని అడిగితే అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. ప్రజలను మాయచేసి కాలం వెల్లదిసేం దుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. భూమిలేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో చోట దక్కలేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆకుల మల్లేశంగౌడ్, నార్సింగి మాజీ ఉపసర్పంచ్ కాలేరు యోగి, జాకీర్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

◆ **పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ**

వెల్దుర్తి(తూప్రాన్): పీఆర్టీయూ డైరీలను మాసా యిపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి లీలావతి బుధవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా డైరీలను యూనియన్ నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ ఎం ధర్మపురి, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు శ్రీని వాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు హరిరంజన శర్మ, జిల్లా కార్యదర్శి రవి, ప్రతినిధులు బాలమణి, భాగ్యలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.